సాక్షి
కర్నూలు
శుక్రవారం ; 27 ; జనవరి ; 2023



### రూ. లక్ష విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గురువారం కర్నూలుకు చెందిన డాక్టర్ బట్టు మల్లేశ్వరరెడ్డి రూ. లక్ష విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు.



### గో సంరక్షణ నిధికి విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి గురువారం హైదరాబాదీకు చెందిన జి.సాంబశివరావు రూ.1,00,116 విరాళంగా అందజేశారు.



### టీబీ డ్యాం సమాచారం

| | |
|---|---|
| పూర్తి మట్టం | : 1,633 అడుగులు |
| ప్రస్తుతం | : 1,617.91 |
| టీఎంసీల సామర్థ్యం | : 105.788 |
| ప్రస్తుతం | : 55.660 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | : 000 |
| ఔట్‌ఫ్లో (క్యూసెక్కులు) | : 8,396 |

## న్యూస్‌రీల్

### 1.85 టీఎంసీల నీరు నిల్వ ఉంచండి

● కమిషనర్ భార్గవ్ తేజ

కర్నూలు (టౌన్): వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కర్నూలు నగర వాసుల తాగు నీటి అవసరాల కోసం సుంకేసుల, గాజులదిన్నె ప్రాజెక్టుల్లో 1.85 టీఎంసీల నీటిని నిల్వ ఉంచాలని నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ జలవనరుల శాఖ ఎస్‌ఈ రెడ్డి శేఖర్‌కు గురువారం లేఖ రాశారు. కర్నూలు నగరంలో జనాభా 6 లక్షలు ఉందని తెలిపారు. ప్రతి రోజు 100 క్యూసెక్కుల ప్రకారం నెలకు 3 వేల క్యూసెక్కుల నీరు అవసరం ఉంటుందన్నారు. ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు 21 వేల క్యూసెక్కుల నీరు నగర ప్రజలకు అవసరమవుతుందని తెలిపారు. ఈ లెక్కన సుంకేసుల రిజర్వాయర్‌లో 1 టీఎంసీ, గాజులదిన్నె ప్రాజెక్టులో 0.85 టీఎంసీ నీటిని నిల్వ ఉంచాలన్నారు.

### నేడు డీఏఏబీ సమావేశం

కర్నూలు(అగ్రికల్చర్): కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి(డీఏఏబీ) సమావేశం శుక్రవారం జరుగనుంది. డీఏఏబీ చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జేసీ రామసుందర్‌రెడ్డి, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు హాజరుకానున్నారు.

### 122 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

ఎమ్మిగనూరుటౌన్: గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో 122 మంది యువకులు రక్తదానం చేశారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఎమ్మిగనూరు సల్ఫీ బైతుల్ మాల్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఉమర్, మూసాజామై, ఖదీర్, నజీర్, అతిక్, అహమ్మద్, మనియార్ అమానుల్లా, వహబ్, అజారుద్దీన్, మన్సూర్ పాల్గొన్నారు.

### ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీకి పదోన్నతి



జి.వెంకటరాముడు

కర్నూలు: ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీ గుండ్లముడుగు వెంకటరాముడుకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి లభించింది. రాష్ట్రంలో 21 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో భాగంగా వెంకటరాముడుకు కూడా అడిషనల్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు ఇచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలం క్రిష్టాపురం గ్రామానికి చెందిన వెంకటరాముడుది వ్యవసాయ కుటుంబం. ఈయన 2012లో గ్రూప్‌-1 ద్వారా డీఎస్పీ హోదాలో పోలీసు శాఖలో చేరారు. మొదట గ్రేహౌండ్స్‌లో అసాల్ట్ కమాండర్‌గా సేవలు అందించారు. నెల్లూరు టౌన్ డీఎస్పీగా, విజయవాడలో సీఐడీ విభాగంలో ఏడాది, ఆదోని డీఎస్పీగా ఏడాది పాటు పనిచేశారు. 2019 జులై 26 నుంచి ఇప్పటివరకు కర్నూలు ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీగా పనిచేస్తున్నారు.

### రూ. 6,399 కోట్లతో భవన నిర్మాణాలు

ఉయ్యాలవాడ: రాష్ట్రంలో రూ. 6,399 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలు చేపట్టినట్లు పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నుంచి కొండుపల్లె వరకు రూ. 9.50 కోట్లతో నిర్మిస్తున్న రహదారిని సీఈ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 4,367 కోట్లతో 10,917 సచివాలయ భవన నిర్మాణాలు చేపడుతోందన్నారు. వీటిలో 5,718 భవన నిర్మాణాలు పూర్తి కాగా రూ. 2,149 కోట్లు నిధులు కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమ చేశామన్నారు. అలాగే రూ. 2,032 కోట్లతో 10,238 రైతు భరోసా కేంద్రాలు నిర్మించాల్సి ఉండగా, 3887 కేంద్రాలు పూర్తి కాగా రూ. 940 కోట్లు నిధులు కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మిగిలిన భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పరిపాలన ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఈయన వెంట ఈఈ రామ్మోహన్, డీఈ లక్ష్మీనరసింహుడు తదితరులు పాల్గొన్నారు.









కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయశాఖ, విద్యాశాఖ, గృహ నిర్మాణ శాఖ శకటాలు

# ప్రజల వద్దకే పాలన

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

- లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు
- సచివాలయ వ్యవస్థ అమలుతో విప్లవాత్మక మార్పు
- ఉగాది నాటికి 13,774 ఇళ్ల నిర్మాణాలు పూర్తి
- ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధన
- 'ఫ్యామిలీ ఫిజీషియన్'తో ఇంటి వద్దకే వైద్యం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కోటేశ్వరరావు





రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తదితరులు

కర్నూలు: సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని, అందుకు సమష్టిగా పనిచేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. కర్నూలులోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీలు కృష్ణకాంత్ పటేల్, డి.ప్రసాద్, డీఆర్వో నాగేశ్వరరావుతో కలసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. సాయుధ బలగాలు కవాతు నిర్వహించగా మైదానంలో పరేడ్ పరిశీలన వాహనం పైనుంచి ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌తో కలసి కలెక్టర్ కోటేశ్వరరావు పర్యటిస్తూ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలను వీక్షించడానికి నగరంలోని ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఈ సందర్భంగా కలెక్టర్ కోటేశ్వరరావు జిల్లా ప్రజలకు వివరించారు.

### గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారం

పల్లె ప్రజలు మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే నిర్దిష్ట వ్యవధిలో సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. పింఛన్లు, ఇంటి పట్టాలు, ఆరోగ్యశ్రీ కార్డు, బియ్యం కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, 1బి, కంప్యూటరైజ్డ్ అడంగల్, ఇసుక బుకింగ్ తదితర 535 రకాల పౌర సేవలు సచివాలయాల ద్వారా అందిస్తున్నామన్నారు. సచివాలయాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 23 లక్షల పౌర సేవలను అందించామన్నారు. జిల్లాలో 71 సచివాలయాల ద్వారా ఆధార్ సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. సచివాలయాలకు 458 శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టగా 135 పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు.



పోలీసుల కవాతు

### పేదలకు సొంతింటి కల సాకారం

నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 344 లేఅవుట్లు, 224 వార్డుల్లో 57,074 ఇళ్ల నిర్మాణాల పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు 6,613 ఇళ్లు పూర్తి కాగా, రూఫ్ కాస్ట్ స్థాయిలో 2,677, రూఫ్ స్థాయిలో 2,277, బేస్‌మెంట్ స్థాయిలో 7,378 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఉగాది నాటికి 13,774 ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఇప్పటివరకు ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.246 కోట్లు చెల్లించామన్నారు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహకారం అందించడంలో భాగంగా 7,358 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.26 కోట్లను మంజూరు చేశామన్నారు. అలాగే గృహనిర్మాణాల్లో నీటి వసతి కల్పించడం కోసం రూ.42 కోట్లు ఖర్చు చేశామన్నారు. జిల్లాలో 80,410 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేశామని, 18,577 మందికి టిడ్కో కింద పట్టాలు, 8,824 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేశామన్నారు.



''మహాత్ముడు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. దేశంలోనే గాక ప్రపంచంలో మరెక్కడా లేని ఈ వ్యవస్థ ద్వారా గ్రామ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రభుత్వ పాలనను నేరుగా ప్రజల గడప వద్దకే వెళ్లింది.''

''జిల్లా పశ్చిమ ప్రాంత కరువు నివారణకు వీలుగా హాలహర్వి మండలం గూళ్యం గ్రామం వద్ద వేదావతి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు సాగుతున్నాయి. రాజోలిబండ కుడిగట్టు కాల్వ పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 9,635 ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు రూ.93 కోట్లతో 8 ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. పత్తికొండ నియోజకవర్గంలో రూ.36 కోట్లతో చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెంచే పనులు పూర్తయ్యాయి.''

– కలెక్టర్ పి.కోటేశ్వరరావు



దిశ పోలీసుల మోటారు సైకిల్ ర్యాలీ

### అవ్వాతాతలకు 'కానుక'

ఈ ఏడాది జనవరి నుంచి ఏడు రకాల పింఛన్‌దారులకు పింఛన్ మొత్తాన్ని రూ.2,500 నుంచి రూ.2,750కి రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ నెల 2,43,573 మంది పింఛన్‌దారులకు రూ.67.61 కోట్లను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. వికలాంగులు, హిజ్రాలు, డప్పు కళాకారులకు రూ.3 వేల చొప్పున తలసీమియా, హిమోఫిలియా వ్యాధిగ్రస్థులకు రూ.10 వేలు, బోదకాలు, పక్షవాతం, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు రూ.5 వేలు చొప్పున పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు.

### అక్కచెల్లెమ్మలకు 'చేయూత'

వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మొదటి విడతలో 1.11 లక్షల మంది మహిళలకు రూ.208 కోట్లు, రెండో విడతలో 1.20 లక్షల మందికి రూ.225 కోట్లు, మూడో విడతలో 1.24 లక్షల మందికి రూ.233 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు. రిలయన్స్, హెచ్‌యుఎల్, ఐటీసీ, పీఅండ్‌జి కంపెనీల సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు 15,502 కిరాణా, టెక్స్‌టైల్ దుకాణాల ఏర్పాటు చేయించామన్నారు. ఇందుకోసం బ్యాంకుల ద్వారా రూ.61.59 కోట్లు రుణాలు మంజూరు చేయించామన్నారు. ఎస్సార్ సున్నావడ్డీ పథకం కింద మూడు విడతలుగా జిల్లాలో 29,520 పొదుపు సంఘాలకు రూ.108.45 కోట్లను ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందన్నారు.

### 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు

విద్యాభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం జగనన్న అమ్మ ఒడి, మనబడి నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యాకానుక వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధన అందించాలన్న ఉద్దేశ్యంతో 32,011 బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశామన్నారు. ఇందులో 29,693 ట్యాబ్‌లు విద్యార్థులకు, 23,018 ట్యాబ్‌లు ఉపాధ్యాయులకు పంపిణీ చేశామన్నారు.

### రైతుకు భరోసా

విత్తు నుంచి విక్రయం దాకా రైతులకు అవసరమయ్యే అన్ని రకాల సేవలను గ్రామంలోనే అందించే విధంగా జిల్లాలో 466 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తున్నారన్నారు. సాగుపై సలహాలు అందించడం, ఈ–పంట నమోదు తదితర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతుభరోసా కేంద్రాలకు 447 శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టగా 74 పూర్తయ్యాయన్నారు. ప్రతి ఆర్‌బీకే పరిధిలో రైతులకు బహుళ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం 145 గోడౌన్లను మంజూరు చేసిందన్నారు.



చిన్న ట్రాక్టర్ల ఉపయోగాలు తెలుపుతూ రైతన్నల ప్రదర్శన

### నిరంతరాయంగా అభివృద్ధి

వైఎస్సార్ విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ ఫిజీషియన్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, ఆసుపత్రుల అభివృద్ధి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, మహిళా శిశు అభివృద్ధి, జగనన్న చేదోడు, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ నేతన్న నేస్తం, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, వైఎస్సార్ జలకళ వంటి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో పారిశ్రామిక, విద్యుత్ రంగ ప్రగతితో పాటు రహదారులు, భవనాల నిర్మాణాల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

### ఆకట్టుకున్న స్టాల్స్, శకటాలు

పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, ఐసీడీఎస్, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, మత్స్యశాఖ స్టాల్స్ వరుస బహుమతులను కైవసం చేసుకున్నాయి. మొత్తం 12 శాఖలకు సంబంధించిన శకటాలు మైదానంలో ప్రదర్శించగా సమగ్ర శిక్ష అభియాన్ శకటానికి మొదటి, వ్యవసాయ శాఖ శకటానికి రెండో, గృహనిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శకటానికి మూడో బహుమతి లభించింది. గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించాయి.



### స్వాతంత్య్ర సమరయోధుల వారసులకు సత్కారం

స్వాతంత్య్రం పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుల వారసులను కలెక్టర్ కోటేశ్వరరావు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌తో కలసి సన్మానం చేశారు. గుర్రం జైపాల్ రెడ్డి, సర్దార్ బుచ్చిబాబు, జి.సుబ్బమ్మ, ఎం.సి.ఎంకమ్మ, ఎస్.డి.నాగేంద్రప్రసాద్, బాషా బియాని, కథం తుక్క చంద్రకుమార్ తదితరులకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.





స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు



రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సంప్రదాయ నృత్య ప్రదర్శన



గణతంత్ర పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థినికి జిల్లా కోర్టులో ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాసరావు



హెచ్‌ఆర్‌సీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్ మాంధాత సీతారామమూర్తి





లోకాయుక్త కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి



దేశ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థుల నృత్య ప్రదర్శన



స్వాతంత్య్ర ఉద్యమంలో కీలక ఘట్టాలకు దృశ్య రూపం

### డీఐజీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఐజీ సెంథిల్ కుమార్

కర్నూలు: బి.క్యాంప్‌లోని కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. డీఐజీ సెంథిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం గావించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఆర్‌డీఎస్పీ రియాజ్ బాషా పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం


రాజశేఖర్‌స్వామి మృతదేహం

హాళగుంద: తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)లో బుధవారం గల్లంతైన హాలహర్వి మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్‌స్వామి(27) మృతదేహం గురువారం 57వ డిస్ట్రిబ్యూటరీ పరిధిలో లభ్యమైంది. ఈ యువకుడు కర్ణాటక రాష్ట్రం బెళగల్ వద్ద ఉన్న సూగూరులో ఈరమ్మ అనే యువతిని వివాహం చేసుకుని ఏడాది నుంచి అక్కడే నివాసం ఉంటున్నాడు. బుధవారం తన తల్లి సుమంగళమ్మ, మామ పంపాపతితో కలిసి సిద్ధాపురంలో తన అవ్వ దినకర్మ ముగించుకుని తిరిగి వెళ్తూ ఎల్లెల్సీలో నీరు తాగేందుకు దిగి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అతని ఆచూకీ కోసం పోలీసులు, బంధువులు కాలువ వెంబడి గాలించగా గురువారం కె బెళగల్ సమీపంలోని 57వ డిస్ట్రిబ్యూటరి పరిధిలో మృతదేహం లభ్యమైంది.

### బ్యాక్‌వాటర్‌లో గుర్తుతెలియని మృతదేహం

పగిద్యాల: ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత ప్రాతకోట శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. పాత ప్రాతకోట సమీపంలోని శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని గుర్తించినట్లు వీఆర్వో హరినాథ్ పోలీ సులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ నాగార్జున హుటా హుటిన సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వయస్సు సుమారు 24 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. నలుపు అడ్డగీతల బనియన్, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, చేతులకు ఎరుపు, తెలుపు దారాలు ధరించినట్లు గుర్తించామన్నారు. ఎవరైనా సమాచారం తెలిస్తే వెంటనే 9121101186, 9121101188కు ఫోన్ చేయాలని ఎస్‌ఐ తెలిపారు.

## గో ప్రదక్షిణ ఎంతో పుణ్యం

కౌతాళం: గో ప్రదక్షిణతో ఎంతో పుణ్యం లభిస్తుందని రామలింగేశ్వర స్వామి పీఠాధిపతి పాల్తూరు చన్నవీర శివచార్య స్వాములు తెలిపారు. మండలంలోని మేళిగనూరు గ్రామంలో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గోశాల నిర్మాణానికి రౌడూకుంద మఠం పీఠాధిపతి శివయోగి శివచార్యులతో కలిసి గురువారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయం అతి పురాతన పుణ్యక్షేత్రమని, పూర్వం రాముడు సీతదేవిని వెతుకుతూ మేళిగనూరులో సూర్యోదయ సమయంలో శివ లింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారు. మేళిగనూరు, నదిచాగి గ్రామాల భక్తులు, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న పీఠాధిపతులు

## అది చిరుత కళేబరమే

**– తేల్చిచెప్పిన ఫారెస్ట్, వెటర్నరీ అధికారులు**

వెల్దుర్తి: యాపర్లపాడు ఫారెస్ట్ బీట్ పరిధిలోని సుబ్బయ్యతాత గుడి అవతల కొండల్లో గుర్తించిన కళేబరం రెండేళ్ల వయసు గల చిరుతపులిదని ఫారెస్ట్ అధికారులు, వెటర్నరీ అధికారులు తేల్చి చెప్పారు. గురువారం ఉదయం వెల్దుర్తి పశువైద్యాధికారి శాంతలత సంఘటనాస్థలికి చేరుకుని కళేబరాన్ని పరిశీలించారు. అనంతరం కర్నూలు జిల్లా అటవీశాఖాధికారి పి శివశంకర్ రెడ్డి, వైల్డ్ ఎనిమల్ కన్జర్వేషన్ ఎన్‌జీఓ సంస్థ ప్రతినిధి శ్రీధర్, కర్నూలు రేంజ్ ఆఫీసర్ సూర్యచంద్రరాజు అక్కడి చేరుకుని కళేబరం అవశేషాలు సేకరించారు. పోస్ట్‌మార్టం అనంతరం డీఎఫ్‌ఓ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ చిరుతపులి నెల క్రితమే చనిపోయినట్లు తెలుస్తోందన్నారు. మృతదేహాన్ని అటవీ జంతువులు పీక్కుతిన్నట్లు అర్థమవుతోందన్నారు. శ్యాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపి మృతికి గల కారణాలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. అన్ని రకాల పరీక్షల అనంతరం కళేబరానికి సంఘటనాస్థలంలోనే దహనక్రియలు పూర్తిచేశారు.


చిరుత కళేబరాన్ని పరిశీలిస్తున్న జిల్లా అటవీశాఖాధికారి పి శివశంకర్ రెడ్డి

## 20 రోజుల్లో పెళ్లి..

**– రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి**


మృతుడు అరుణ్ పాండు (ఫైల్)

ఆదోని అర్బన్: పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువకుడు మృత్యు ఒడి చేరాడు. మరో ఇరవై రోజుల్లో పెళ్లి ఉండగా.. గుర్తు తెలియని వాహనం రూపంలో మృత్యువు కబళించింది. ఈ దుర్ఘటన గురువారం సాయంత్రం పెద్దహరివాణం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎమ్మిగనూరు మండలం గుడికంబాల గ్రామానికి చెందిన హేమాద్రి, రేణుక దంపతుల మొదటి కుమారుడు అరుణ్‌పాండు (24) శిరుగుప్పలోని ఓ ఫర్టిలైజర్స్ దుకాణంలో పని చేస్తున్నాడు. రోజూ లాగే గురువారం కూడా విధులు ముగించుకొని గ్రామానికి వస్తుండగా.. పెద్దహరివాణం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో క్షతగాత్రుడిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కాగా అరుణ్‌పాండుకు మద్దికెర గ్రామానికి చెందిన ఓ యువతితో పెళ్లి నిశ్చయమైంది. మరో 20 రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉంది. ఇంతలోనే ఘోరం జరిగిపోయిందని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి రేణుక

# రేపు ధార్మిక సంస్థల ఆత్మీయ సమ్మేళనం


ధార్మిక సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ధార్మిక సంస్థల ప్రతినిధులు

కర్నూలు కల్చరల్: భారతీయ సనాతన వైదిక ధర్మం కోసం పనిచేసే సంస్థలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి ఒకే ఆలోచనతో ముందుకు సాగేందుకు లలితా పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ధార్మిక సంస్థల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు లలితా పీఠం పీఠాధిపతులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి పేర్కొన్నారు. గురువారం సమ్మేళానికి సంబంధించి కరపత్రాలను పీఠంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి రాజకీయాలకతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో కేవలం ధార్మిక పరమైన విషయాలు మాత్రమే చర్చించడం జరుగుతుందన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా స్వామీజీలు సమ్మేళనానికి హాజరై మార్గదర్శనం చేయనున్నారన్నారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వర పీఠాధిపతులు నిత్యానంద భారతిస్వామి, సద్గురు నాగలింగ శివాచార్య శివజీవైక్య మఠం పీఠాధిపతులు సద్గురు యల్లప్పస్వామి, శ్రీరామిరెడ్డి తాత సంస్థాన్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాసరి రామచంద్రారెడ్డి, కామధేను గోశాల వ్యవస్థాపకులు బి.శ్రీరాములు, హనుమాన్ దీక్ష గురువు రామాంజనేయులు, లక్ష్మిరెడ్డితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఎస్‌జీఎఫ్ కరాటే, బాక్సింగ్ పోటీలు

కర్నూలు (టౌన్): నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు అండర్–19 ఏపీ స్కూల్స్ గేమ్స్ జిల్లాస్థాయి కరాటే, బాక్సింగ్ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**క్రికెట్ జట్టుకు అభినందన**

ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన 66వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంటులో కర్నూలు జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. దీంతో జట్టు సభ్యులను గురువారం జిల్లా వృత్తి విద్యాధికారి జమీర్ పాష తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు.



# సేవలకు ప్రశంస

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవార్డులు ప్రకటించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా గురువారం పురస్కారాలను ప్రదానం చేశారు. కర్నూలు పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా పలువురు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. – కర్నూలు


కలెక్టర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కర్నూలు కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ


హరిప్రసాద్, కర్నూలు ఆర్డీఓ | నాసరరెడ్డి, జెడ్పీ సీఈఓ | మోహన్‌దాస్, పత్తికొండ ఆర్డీఓ | విజయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ | ఎల్. అప్పలకొండ, సీపీఓ | పి.వి.రమణ, సెట్కూరు సీఈఓ


వెంకటలక్ష్మమ్మ, బీసీ వెల్ఫేర్ అధికారి | రంగారెడ్డి, డీఈఓ | నాగిని, మైన్స్ డీడీ | పవన్‌కుమార్, ఏడీ, సర్వే | శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ | నరేంద్రనాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్, జీజీహెచ్


రామగిడ్డయ్య, డీఎంహెచ్‌ఓ | శ్రీనివాసకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ | పల్లె శివశంకర్‌రెడ్డి, డీఎఫ్‌ఓ | శ్యామలమ్మ, మత్స్యశాఖ జేడీ | వెంకటనారాయణ, హౌసింగ్ పీడీ | శ్రీధర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ


కె.ఎల్.ఆర్.కుమారి, ఐసీడీఎస్ పీడీ | డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ | బి.వై.మునిప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ | డాక్టర్ శ్రీరాములు, వైద్య ఆరోగ్య శాఖ | రామచంద్రయ్య, పశుసంవర్ధకశాఖ జేడీ | హేమలత, వైద్య ఆరోగ్య శాఖ


డాక్టర్ భాస్కర్, అడిషనల్ డీఎంహెచ్‌ఓ | డాక్టర్ నూకరాజు, జిల్లా మలేరియా అధికారి | జి.వెంకటేష్, ఏఓ, కలెక్టరేట్ | వెంకటేశ్వర్లు, డి-సెక్షన్ సూపరింటెండెంట్ | రామమురళీమోహన్, డిప్యూటీ తహసీల్దార్ | మౌనిక, సీనియర్ అసిస్టెంట్


సుధ, డిప్యుటీ తహసీల్దార్ | లోకేష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ | వెంకోబ, జేసీ డ్రైవర్ | రాజారెడ్డి, టైపిస్ట్ | శివప్రసాదరెడ్డి, తహసీల్దార్, ఓర్వకల్లు | శివరాముడు, తహసీల్దార్, గూడూరు


వేణుగోపాల్‌రావు, ఏఓ, ఆర్డీవో కార్యాలయం | రమేష్ బాబు, తహసీల్దార్, కల్లూరు | ఇస్వరూప, వీఆర్వో | కె.కుమారస్వామి, తహసీల్దార్, ఆస్పరి | రామలక్ష్మి, డిప్యుటీ తహసీల్దార్ | సి.నాగరాజు, ఆఫీస్ సబార్డినేట్


వరలక్ష్మి, వీఆర్వో | జయరాముడు, సర్వేయర్ | ఇంతియాజ్, వీఆర్వో | షర్మిలారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ | రామాంజనేయులు, డిప్యుటీ తహసీల్దార్ | ప్రసాద్ అడిషనల్ ఎస్పీ


కె.సురేష్ బాబు, అడిషనల్ ఎస్పీ | శ్రీనివాసులు, సీఐ, టూటౌన్ | పి.శంకరయ్య, సీఐ, ఫోర్త్‌టౌన్ | అబ్దుల్ గౌస్, సీఐ, పీసీఆర్ | గుణశేఖర్ బాబు, సీఐ, డీసీఆర్‌బీ | బి.వి.విక్రమసింహ, సీఐ, ఆదోని


మహేశ్వరరెడ్డి, సీఐ, ఆదోని రూరల్ | రామకృష్ణారెడ్డి, సీఐ, పత్తికొండ | వి.ఎస్.రమణ, రిజర్వ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ | యుగంధర్ బాబు, డీఎస్పీ, ఎస్సీ, ఎస్టీ సెల్ | ఎస్.రామకృష్ణ, ట్రాఫిక్ పీఎస్ | ప్రశాంత్, వీఆర్వో


నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ | ఎస్.ఎం.డి.ఖాద్రి, ఏడీ, అగ్రికల్చర్ | కె.బాబురావు, వెటర్నరీ ఆఫీసర్ | గోన నాగరాజు, డీఈఈ, ఏపీఈడబ్ల్యూఐడీసీ | డాక్టర్ కె.అనుపమ, అసిస్టెంట్ కమిషనర్, ఆదోని | ఎన్.గంగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు


సత్యనారాయణ, మేనేజర్, సెట్కూరు | ఎస్.లీలావతి, పీసీ మహిళా పోలీస్ | మేఘన ప్రియాంక, విలేజ్ హార్టికల్చర్ ఆఫీసర్ | రామాంజనేయరెడ్డి, ఏఎస్‌ఓ, సివిల్ సప్లయ్స్ | ఎస్.రమేష్, డీటీసీ | ఎస్.శ్యామ్యూల్ పాల్, ఏడీఈ, డీఈఓ ఆఫీస్


పి.సోమశివారెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ | రామాంజనేయులు, సీఈఓ, కేడీసీసీ బ్యాంక్ | వి.మోహన్, ఐ అండ్‌పీఆర్ వీడియోగ్రాఫర్ | డాక్టర్ జి.ప్రసాద్ బాబు, సైంటిస్ట్ కోఆర్డినేటర్ | కె.ప్రకాష్, సెక్రటరీ, లైబ్రరీ | కె.మధుసూదన్‌రావు, డీఎంహెచ్‌ఓ, ట్రైబల్